దాతల సహకారం అభినందనీయం

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

అడ్డాకుల పాఠశాలలో మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

మూసాపేట(అడ్డాకుల), జూన్ 19 : దాతల సహకారం అభినందనీయమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కొనియాడారు. బుధవారం అడ్డాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎల్అండ్‌టీ సంస్థవారు నిర్మించిన మరుగుదొడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులను పంపిణీ చేశారు. అదేవిధంగా మూసాపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందజేశారు. అలాగే పాఠశాలలో శుద్ధజలం ప్లాంట్, గ్రామ పంచాయతీకి ఫ్రీజల్ బాక్స్, వైకుంఠ రథాన్ని అందజేసిన దాతలను ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. అనంతరం రైతుబీమా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎంపీపీ కృష్ణయ్య, మాజీ జెడ్పీటీసీలు రామన్‌గౌడ్, బాలనర్సింహులు, తాసీల్దార్ బ్రహ్మంగౌడ్, ఎంఈవోలు నాగయ్య, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ..

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), జూన్ 19 : చిన్నచింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే వద్దకు చేరిన ఇసుక పంచాయితీ

మూసాపేట, జూన్ 19 : మండల కేంద్రంలోని రామస్వామి గుట్టపై పురాతనమైన రామలింగేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు కోతకు గురై అధ్వానంగా మారింది. దీంతో ఆలయ కమిటీ స భ్యులు సీసీ రోడ్డు నిర్మాణానికి దాతల సహకారాన్ని కోరారు. 16 టిప్పర్ల కంకర, 1,600 సంచుల సిమెంట్‌ను అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు నరేందర్ తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణానికి ఇసుక అవసరముండగా, మూసాపేట తాసీల్దార్ బ్రహ్మంగౌడ్‌ను కలిసి విన్నవించారు. ఇసుక ఎక్కువ ట్రిప్పుల అవసరం ఉండడంతో త న పరిధి కాదని చెప్పారు. ఇందుకు సంబంధించి జేసీ అనుమతి పత్రాన్ని కూడా తాసీల్దార్‌కు చూపించారు. సీసీ రోడ్డు వేసేది ప్ర భుత్వ స్థలం కావడంతో ఇసుక అనుమతి ఇవ్వలేనని చెప్పారు. దీంతో ఆలయ కమిటీ సభ్యులు, పార్టీలకతీతంగా బుధవారం మరోమారు తాసీల్దార్ వద్దకు చేరుకొని ఎందుకు ఇవ్వరని వాగ్వివాదానికి దిగారు. ప్రభుత్వ స్థలంలో రోడ్డు వేసుకోవచ్చనే అనుమతి పత్రం ఉంటేనే అనుమతి ఇస్తానని చెప్పగా, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డిని కలిశారు. ఇందుకు ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడి

- పాలమూరు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు


భూత్పూర్‌లో ఎరువుల వివరాలను తెలుసుకుంటున్న డీఏవో వెంకటేశ్వర్లు

భూత్పూర్, జూన్ 19 : రైతులు రసాయనిక ఎరువులను వీడి సేంద్రియ ఎరువులను వాడడం వల్ల అధిక దిగుబడి పొందవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం ఆయన స్థానిక సింగిల్‌విండో కార్యాలయంలో ఎరువులు, విత్తనాలను పరిశీలించారు. ఎరువులను సబ్సిడీ ద్వారా పొందాలంటే ఆధార్‌కార్డు, భూమి పాస్‌బుక్, ఆన్‌లైన్ చేసిన దరఖాస్తు జిరాక్స్‌లను అధికారులకు ఇవ్వాలన్నారు. డీలర్లు ఎరువులకు సంబంధించిన స్టాక్ వివరాల బోర్డును ప్రదర్శనలో ఉంచాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏవో మురళీధర్, సీఈవో రత్నయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

PUBLIC NOTICE

NOTICE is hereby given to the public at large that our Client has instructed us to investigate the title of land admeasuring 4598 sq yards (Ac 0.38 gts) in survey nos. 1361 and 1362 situated at Nandigama Village, Kothur Mandal, Mahboobnagar district, Telangana, more particularly described in the schedule below **("Property)** owned by Vinay Kumar Goyal and family having purchased the same from Abhishek Somani under Sale Deed dated April 29, 2013 bearing Doc No. 5461 of 2013, SRO Shadnagar and Sale Deed dated April 29, 2013 bearing Doc No. 5462 of 2013, SRO Shadnagar. Any person including any banks, financial institutions, entity, having any valid and legal claim/s or right/s or title or demand or interest in respect of the subject Property or any part thereof, by way of inheritance, share, sale, mortgage, lease, sub lease, easement, assignment, development rights, any agreement, power of attorney, lis pendens, stay order, attachment, decree, lien, charge, license, gift, possession or encumbrance howsoever or otherwise is hereby required and called upon to intimate (in writing) to the undersigned within **5 (five) days** from the date of publication of this notice of his/her such claim, if any, with certified copies of all supporting documents, failing which the claims, if any, of such person shall be treated as waived and not binding on our Client.

Schedule

All that piece and parcel of land admeasuring 4598 sq yards in survey nos. 1361 and 1362 situated at Nandigama Village, Kothur Mandal, Mahboobnagar district, Telangana, is bounded by:- NORTH: Nandigama To Veerlapally Road, SOUTH: Goutan Land, EAST: Neighbour Land, WEST: Neighbour Land.

Sd/- **Mrs. Meera A. Jaiswal**
Advocate
#201, Nirmitee's Landmark, MLA Colony, Road No.12, Banjara Hills, Hyderabad- 500 034
(Phone +91-9949596968).

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Talari Srinivas S/o Buggaiah, age 38 years, Occ: Business, R/o H.No.2-15, Janampally Village, Gandweed Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్థి పై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential open plot admeasuring 242 Sq.Yrds., 2 guntas out of Sy.No.1752/a/2/1/2, situated at Kosgi Village, Kosgi Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** Land of P. Keshavulu, **West:** Land of K. Laxmidevamma, **North:** Road, **South:** Land of G Bicchappa.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఉద్యోగ అవకాశం

★**NBFC** కంపెని నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం **15K** నుండి **20K** వరకు ఇవ్వబడును. సం.ప్ర. **8660148086, 9590125555.**
NT-MBNR

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech., Diploma, D-ఫార్మసీ, B-ఫార్మసీ, D.Ed., B.Ed., B.P.Ed., MBA, MCA, B.Sc (Agri), B.Sc (నర్సింగ్), GNM. *4 నెలల్లో పరీక్షలు. 8866977112, 339.
NT-333727

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

'ధరణి' దరఖాస్తులు పరిష్కరించాలి

- కలెక్టర్ విజయేందిర బోయి

జడ్చర్ల తాసీల్దార్ కార్యాలయంలో ధరణి దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

జడ్చర్ల, జూన్ 19: ధరణి పోర్టల్ ద్వారా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి జడ్చర్ల తాసీల్దార్‌ను ఆదేశించారు. నూతనంగా జిల్లాకు వచ్చిన కలెక్టర్ విజయేందిర బుధవారం జడ్చర్ల తాసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల గురించి, రిజిస్ట్రేషన్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం కలెక్టర్ మాట్లాడుతూ ధరణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరగా పరిష్కరించేందుకు జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రాజీవ్‌రెడ్డి, ఆర్ఐలు రవిశంకర్, సలావుద్దిన్, తిరుపతయ్య, వెంకట్‌రాములు, తదితరులు ఉన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరా పరిశీలన..

జడ్చర్లటౌన్, జూన్19 : జడ్చర్ల మండలంలోని గంగాపూర్‌లో బుధవారం మిషన్‌భగీరథ తాగునీటి సరఫరాను కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు. ఎస్సీకాలనీలో నీటి సరఫరా, నల్లా కనెక్షన్లపై ఆరా తీశారు. తాగునీటి సరఫరా ఏ విధంగా జరుగుతుందని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ, నల్లా కనెక్షన్ల సర్వే గురించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీవో జగదీశ్, మిషన్‌భగీరథ సిబ్బంది ఉన్నారు.

కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకోవాలి

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 19: ప్రభుత్వ శాఖ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయందిర బోయి అధికారులకు సూచించారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయా సముదాయంలోని గదులు, వసతులు, సెక్షన్ విభాగాలను పరిశీలించారు. అనవసరమైన వస్తువులను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డీఆర్‌డీవో రవికుమార్, ఏవో శంకర్, ఉన్నత అధికారి పాల్గొన్నారు.

హరితహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ఊట్కూర్, జూన్ 19: హరితహారం కార్యక్రమం పట్ల అధికారులు, ఉపాధి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీడీవో ధనుంజయగౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని పెద్దపొర్ల గ్రామాన్ని సందర్శించి పచ్చదనం, పరిశుభ్రతను పర్యవేక్షించారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తగా మొక్కలు నాటేందుకు పాదులు తీయించారు. పరిశుభ్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా దుకాణాల యజమానులు నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వాడితే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులను రెన్యూవల్ చేయాలి

పాలమూరు,జూన్19: జిల్లాలోని సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగులను రెన్యువల్ చేయాలని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. జిల్లాలో సుమారు 700మందికి పైగా ఎస్ఎస్ఏ (సమగ్రశిక్ష అభియాన్)ఉద్యోగులు ,ఉద్యోగినులు ఉన్నారని, వీరందరినీ ప్రతి విద్యా సంవత్సరం చివరి రోజుల్లో ఆటో రెన్యువల్ చేసేవారని, ఈ ఏడాది కూడా ఏప్రిల్ 29వ రోజు ఎస్ఎస్ఏ ఉద్యోగులను అందరినీ రెన్యువల్ చేయాలని ఆర్‌సి నం.1575/ఎస్ఎస్/78/2024 ఏప్రిల్ 22న ఏపీడీ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్ విజయేందిరను కలిసి వినతి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, రాష్ట్ర జేఏసీ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఖాజామైనోద్దీన్, కోశాధికారి విక్రమ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

మహబూబ్‌నగర అర్బన్/మక్తల్/జడ్చర్ల/నవాబ్‌పేట/హన్వాడ, జూన్ 19 : కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, ఎంపీ రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, మక్తల్‌లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తదితర నాయకులు కేక్ కట్ చేశారు. మండలాలు, గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న షీ టీమ్ పోలీసులు

ఊట్కూర్, జూన్ 19: సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తల్లిదండ్రులకు సైతం అవగాహన కల్పించాలని ఏఎస్సై శ్రీదేవి అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోలీస్ చట్టాలు, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలనే ఉద్దేశంతో ఎస్పీ యోగేశ్ గౌతమ్ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపరాదని, సెల్‌ఫోన్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడపరాదని, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా అందరూ అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లా పరిధిలో మహిళలు, విద్యార్థుల రక్షణ, భద్రత కోసం షీ టీమ్స్ పనిచేస్తున్నాయని, ఎలాంటి ఆపదలో అయినా షీ టీమ్ నంబర్ 87126 70398కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930, 108, 100, 112 లకు ఫోన్ చేసి పోలీసుల తక్షణ సహాయం పొందాలన్నారు.

కొత్త చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న డీఎస్పీ మహేశ్

నారాయణపేట, జూన్ 19: జూలై నుంచి అమలు కానున్న కొత్త చట్టాలపై ప్రతి పోలీస్ అధికారి అవగాహన కలిగి ఉండాలని డీఎస్పీ మహేశ్, సీఐ శివశంకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులకు నూతన చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం 2023లపై అవగాహన ఉన్నప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలమన్నారు. నూతన చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్నప్పుడే ప్రజలకు సరైన న్యాయం అందించి నేరస్థులకు శిక్షలు వేయగలమన్నారు. కార్యక్రమంలో కోస్గి సీఐ సోమనర్సయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్ఐలు, హెచ్‌సీలు, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

మాగనూర్, జూన్ 19: మండలంలోని అన్ని పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్న భోజన కార్మికుల చేత తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బలరాం, జిల్లా నాయకులు ఆంజనేయులు మాట్లాడుతూ.. గౌరవ వేతనంతోపాటు విద్యార్థుల మెనూ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, సంవత్సరాల తరబడి బిల్లులు రాక పోవడంతో అప్పులు చేసి, భోజనాలు పెడుతున్నారని అన్నారు. అప్పులకు వడ్డీ కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఈనెల 24న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా నాయకులు బాబు, మంగమ్మ, స్వర్ణలత, నర్మద, ఉమాదేవి, గంగమ్మ, శాంతమ్మ, తహేర, సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగా సామాజిక తనిఖీ

జడ్చర్ల, జూన్ 19: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ నామమాత్రంగా సాగింది. మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి 31వరకు ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై 3వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సజావుగా సాగింది. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉపాధిహామీ పథకం పనుల్లో జరిగిన అవినీతి, అక్రమాలను ప్రజావేదిక దృష్టికి తీసుకురావాల్సిన ప్రజలు సమావేశానికి రాలేదు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా సామాజిక తనిఖీ బృందం చేపట్టిన తనిఖీలను సభకు వివరించారు. గ్రామాల్లో ఈజీఎస్‌లో చేపట్టిన పనులకు సంబంధించిన ఫొటోలు, పనులకు రాని కొంతమంది కూలీల పేర్లు నమోదు చేయడం, మస్టర్ పూర్తి అయిన తర్వాత కొందరు పేర్లు చేయడం, హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు కొంతమేర ఎండిపోవడం వంటి అంశాలను సామాజిక తనిఖీ బృందం సభకు దృష్టికి తీసుకొచ్చింది. సామాజిక తనిఖీలో కొన్ని గ్రామాలకు జరిమానాలు విధించారు. బుధవారం 16 గ్రామాలకు సంబంధించి సామాజిక తనిఖీ ముగిసింది. ఇంకా 8 గ్రామాల సామాజిక తనిఖీలు గురువారం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సుశీల, అడిషనల్ డీఆర్డీవో ముషాహిదాబేగం పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ

జడ్చర్ల, జూన్ 19: జడ్చర్ల మండలం మల్లెబోయిన్‌పల్లి యూపీఎస్ పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు ఏఎంవో శ్రీనివాసులు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు బుధవారం పంపిణీ చేశారు.

బోయపల్లి పాఠశాల సందర్శన..

పాలమూరు,జూన్19: మహబూబ్‌నగర్‌లోని బోయపల్లి జెడ్పీ పాఠశాలను బుధవారం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాసులు సందర్శించారు.

పాఠశాల తనిఖీ..

మిడ్జిల్, జూన్19: మండలంలోని వేముల, ఈదులబావి తండా, తుల్జా నాయక్ తండా, గొల్లోని కుంట తండాలో ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో మంజులాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు.

దుస్తులు, నోట్‌బుక్స్ పంపిణీ

ఊట్కూర్, జూన్ 19: మండలకేంద్రంలోని శ్రీరాం నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం దుస్తులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.

పాఠ్యపుస్తకాలు పంపిణీ..

కృష్ణ, జూన్ 19 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు బుధవారం హెచ్ఎం కిశోర్ కుమార్ పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మండల క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

నులిపురుగులను నిర్మూలించాలి

నారాయణపేట టౌన్ : ర్యాలీని ప్రారంభిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

నారాయణపేట టౌన్, జూన్ 19: నులి పురుగుల నిర్మూలనకు కృషి చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో శైలజ అన్నారు. బుధవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుంచి నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో డీఐవో బాలాజీరావు, పీవో టీబీ లెప్రసీ సాయిరాం, ఎంపీహెచ్‌ఈవో గోవిందరాజు, డీపీవో బిక్షపతి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట మండలంలో..

నారాయణపేట రూరల్, జూన్19: పేట మండలంలోని జాజాపూర్, సింగారం, కోటకొండ తదితర గ్రామాల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మీదేవమ్మ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, జూన్ 19: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు కిరీటి కుమార్, శ్రావణి, హర్షిత, సిబ్బంది సువర్ణ, స్వరూప, గీత, బస్వరాజ్ పాల్గొన్నారు.

ధన్వాడ మండలంలో..

ధన్వాడ, జూన్ 19: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని కిష్టాపూర్, కొండాపూర్, గున్ముక్ల, కంసాన్‌పల్లి, ఎంనోనిపల్లి గ్రామాల్లో బుధవారం ర్యాలీని నిర్వహించారు.

ఊట్కూరు మండలంలో..

ఊట్కూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఊట్కూర్, జూన్ 19: నులిపురుగు నివారణకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని పీహెచ్‌సీ వైద్యురాలు భవాని అన్నారు. బుధవారం ఊట్కూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించి నులిపురుగు నివారణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించా రు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. 1నుంచి 9 సంవత్సరాల పిల్లలందరికీ మాత్రలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో విజయకుమార్, సూపర్‌వైజర్లు నర్సింహులు, మణిమాల, ఏఎన్ఎంలు కవిత, శైలజ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల చేస్తున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

సికిల్‌సెల్ అనీమియాను దరిచేరనీయొద్దు

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 19: ప్రపంచ సికిల్ సెల్ అనీమియా వ్యాధి వచ్చిన వారికి చికిత్సతో పాటు నిర్మూలించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ అదనపు కలెక్టర్ మోహన్‌రావు తెలిపారు. బుధవారం ప్రపంచ సికిల్‌సెల్ అనీమియావ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని అయ్యప్పగుట్ట వద్ద ఉన్న బంజారా భవన్‌లో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి చత్రునాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా వైద్య అధికారి కృష్ణతో కలిసి అదనపు కలెక్టర్ మోహన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వ్యాధి ప్రబలకుండా ఉండేందుకు జాగ్రతలు తీసుకోవాలని, మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. రక్తహీనతను అధిగమిస్తే వ్యా ధులు రాకుండా అరికట్టవచ్చన్నారు. ఆకు కూరలు, పండ్లు అధిక మొ త్తంలో ఆహారంగా తీసుకోవాలన్నారు. జిల్లాలో పీవీటీజీ కార్యక్రమాల ద్వారా 1,441 మందిని గుర్తించామని, వీరిలో 40 ఏండ్లలోపు ఉన్న 640 మందికి ఈ సికిల్‌సెల్ అనీమియాకు సంబంధించిన రక్త పరీక్షలు చేయగా, అందులో నలుగురిని గుర్తించామని తెలిపారు. వ్యాధి వచ్చిన వ్యక్తులు వివాహం చేసుకుంటే భవిష్యత్‌లో పిల్లలకు వ్యాధి వచ్చే అవకాశం ఉందని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ తెలిపారు.కార్యక్రమంలో సంధ్య కిరణ్మయి, భాస్కర్‌నాయక్, రఫీ, తిరుపతిరావు, సునీత పాల్గొన్నారు.

ఆల్ ఇండియా సౌత్‌జోన్ టోర్నీలో పాల్గొన్న విద్యార్థులకు అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్

పాలమూరు, జూన్ 19 : స్థానిక ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు గత నెలలో జాతీయ స్థాయిలో జరిగిన ఆల్ ఇండియా సౌత్‌జోన్ టోర్నమెంట్ ఆర్చరీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సందర్భంగా బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్ శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి జీవితానికి మంచి ప్రమాణాలు కావాలంటే క్రీడారంగంలో ముందుండాలన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, జీవితంలో క్రీడారంగం ముఖ్యమైనదని తెలిపారు. అనంతరం పీయూ ఫిజికల్ డైరెక్టర్ డా.శ్రీనివాసులును శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీపాదగంగాధర్,అకాడమీక్ కో ఆ ర్డినేటర్ లావణ్య, ఐక్యుఏసీ కో ఆర్డినేటర్ డా.విజయలక్ష్మి, సురయ్య, జ బీన్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 19: తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ నిరుద్యోగులకు 45రోజులు ఉచితంగా గ్రూప్-2, 3 ఉద్యోగాలకు కోచింగ్ ఇవ్వనున్నట్లు జిల్లా మైనారిటీ వైల్ఫేర్ అధికారి ఎంకే రవీంద్రనాథ్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయం మహబూబ్‌నగర్‌లో దరఖాస్తులు తీసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తులు పూ ర్తి చేసి ఈనెల 30వ తేదీలోగా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం రూమ్ నెంబర్-205, 2వ ఫ్లోర్, ఐడీవోసీ బిల్డింగ్ మహబూబ్‌నగర్‌లో అందజేయాలని సూచించారు. మిగతా సమాచారం కొరకు 79933570 89, 7382713597, 9052522696ను సంప్రదించాలని తెలిపారు.

22న జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు

మక్తల్, జూన్ 19: ఈనెల 22న జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపాలం తెలిపారు. బుధవారం మక్తల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 12 నుంచి 15ఏండ్ల వయస్సు గల బాలురు అర్హులని, ఉదయం 7గంటలకు మక్తల్ మినీ స్టేడియంలో ఐదు కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీ ఉంటుందని పేర్కొన్నారు. విజేతలకు ఈనెల 24న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న సైక్లింగ్ అకాడమీ ప్రవేశం కొరకు జరిగే ఎంపిక పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు చదువుతున్న పాఠశాల నుంచి బోనఫైడ్ తీసుకురావాలని, ఆధార్‌కార్డు జిరాక్స్, క్రీడాదుస్తులు ధరించి, సొంత సైకిల్‌తో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. సమావేశంలో సైక్లింగ్ అసోసియేషన్ సభ్యులు రమేశ్ కుమార్, అమ్రేశ్, దామోదర్ ఉన్నారు.

ఉల్లి ధరలు తగ్గుముఖం

దేవరకద్ర, జూన్ 19 : దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం ఉల్లి ధరలు కొంత తగ్గుముఖం పట్టాయి. దాదాపు 104క్వింటళ్లకు పైగా ఉల్లి మార్కెట్‌కు రాగా, గరిష్ఠంగా 2,900, కనిష్టంగా 2,200 లకు పలికినట్లు అధికారులు తెలిపారు. గత వారం రూ.3,400 ధర ఉండగా, ఈ వారం రూ.500ల వరకు తగ్గింది.

'రైతుబంధు' నిధులు విడుదల చేయాలి

ధన్వాడ, జూన్ 19: ఖరీఫ్ ప్రారంభమైనప్పటికీ తెలంగాణ ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని ధన్వాడ జెడ్పీటీసీ విమలాదేవి విమర్శించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ.15వేలు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు వెంటనే ఎకరాకు రూ.15వేల చొప్పున రైతుబంధు ఇవ్వాలని, రుణమాఫీ అమలు చేయాలన్నారు.

అన్ని గ్రామాల్లో రక్తహీనత పరీక్షలు

నవాబ్‌పేట, జూన్19: మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించి రక్తహీనత పరీక్షలు చేపడతామని మండల వైద్యాధికారి డా.నరేశ్‌చంద్ర పేర్కొన్నారు. మండలంలోని చాకలిపల్లిలో బుధవారం వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి రక్తహీనత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డా.నరేశ్‌చంద్ర మాట్లాడుతూ ఈనెల 19నుంచి జులై 3వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తామన్నారు. రక్తహీనత ఉన్నవారికి ప్రత్యేక వైద్యం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అంబీబాయి, మాజీ సర్పంచ్ రాములమ్మ, నాయకులు శేఖర్, చెన్నయ్య, వైద్య సిబ్బంది రాములు, శరభలింగం, శ్రీనివాస్, అవినాశ్, పుష్పలత పాల్గొన్నారు.

పాఠశాలలను బలోపేతం చేయాలి

హన్వాడ, జూన్ 19: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీపీ బాలరాజు అన్నారు. బుధవారం మండలంలోని బుద్ధారంలోని ప్రాథమిక పాఠశాలల్లో చదువుకుంటున్న 120మంది విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్ బ్యాగులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో రాజునాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభ్యాస దీపికలు పంపిణీ

నారాయణపేటరూరల్, జూన్ 19 : పేట మండలంలోని జాజాపూర్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు అ భ్యాస దీపికలు పంపిణీ చేశారు. భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, గణితం, సాంఘీకశాస్త్రంకు సంబంధించిన అభ్యాస దీపికలను అందజేశారు. కార్యక్రమం లో జీహెచ్ఎం, ఉపాధ్యాయులు శోభారాణి, విజయ్‌కుమార్, మధుసూదన్‌రావు, భానుప్రకాశ్, లక్ష్మణ్, శిరీష, కృష్ణవేణి పాల్గొన్నారు.